Registered No. HSE/49. [Price : Rs.3.00 Paise

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 61] AMARAVATI, MONDAY, 16th DECEMBER , 2019.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on - 16th December, 2019.

## L. A. BILL No. 61 of 2019.

**A BILL FURTHER TO AMEND THE MUNICIPAL CORPORATIONS ACT, 1955 AND THE ANDHRA PRADESH MUNICIPALITIES ACT, 1965**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth Year of the Republic of India, as follows:-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Municipal Laws (Amendment) Act, 2019. — Short tiltle and commencement.

(2) It shall come into force on such date as the State Government may by notification in the Andhra Pradesh Gazette, appoint.

**2.** In the Municipal Corporations Act, 1955,- — Amendment of Act II of 1956.

(1) in section 197, in sub-section (1), in clause (i), sub-clause (f) shall be omitted.

(2) in sections 420 and 421, for the words " an advertisement or advertisement or an advertising" wherever they occur, the words "Display Device" shall be substituted.

**3.** In the Andhra Pradesh Municipalities Act, 1965,- — Amendment of Act 6 of 1965.

1) in section 81, in sub-section (1), clause (b) shall be omitted.

2) in section 115,-

i. in the marginal heading, for the word "advertisements", the words "Display Devices" shall be substituted;

ii. for the word "advertisement" wherever it occurs, the words "Display Device" shall be substituted;

ill. in sub-section (2),in clause (ii) for the word "tax", the word "fee" shall be substituted;

iv. for sub-section (3), the following shall be substituted, namely,-

"(3) Subject to the provisions of sub-section (2) in the case any Display Device liable to the registration and permission fee, the Commissioner shall grant permission for the period to which the payment of the fee relates.".

3) in sections 116 and 117, for the word "advertisement" wherever it occurs, the words "Display Device" shall be substituted.

4) in section 118,-

i. In the marginal heading, for the word "advertisements", the words "Display Devices" shall be substituted.

ii. for the word "advertisement" wherever it occurs, the words "Display Device" shall be substituted.

5) For section 119, the following shall be substituted, namely,-

"119. Collection of fee on Display Devices:- The Commissioner may form out the collection of registration fees and permission fees on Display Devices, for any period not exceeding one year at a time on such terms and conditions as may be determined by the council."

## STATEMENT OF OBJECTS AND REASONS

Entry No.92 of the Union List and Entry No.55 of the State List of the VII Schedule to the Constitution of India were omitted through the Constitution (One Hundred and First Amendment) Act, 2016. In addition, the Government of India have introduced provisions under sections 5 (1) (e) and 5 (1) (g) of the Goods and Services Tax (Compensation to States) Act, 2017 (Central Act No.15 of 2017), whereby taxes, any cess or surcharge or fee levied under entry 66 read with entry 55 had been subsumed under goods and service tax.

Relevant provisions of the State Legislations were amended in section 173 of the Andhra Pradesh Goods and Services Tax Act, 2017 (Act No.16 of 2017), by omitting or deleting the following provisions as below:

a) Section 14 of the Andhra Pradesh Municipal Corporations Act, 1994 (Act No.25 of 1994) in so far as it refers to clause (f) of sub-section (1) of section 197 of the Municipal Corporations Act, 1955;

b) Section 114 of the Andhra Pradesh Municipalities Act, 1965 (Act No.6 of 1965);

In pursuance of the above the Andhra Pradesh Goods and Services Tax Act, 2017, there is every need to amend the Municipal Corporations Act, 1955 and the Andhra Pradesh Municipalities Act, 1965. It is intended to regulate and manage Display Devices to improve and protect public safety, to achieve full potential of revenue to the Urban Local Bodies and to discourage visual clutter caused by Display Devices which will ultimately lead to enhancement of aesthetics in urban landscape and public safety which strengthening the Urban Local Bodies financially.

Accordingly, Government have decided to amend the Municipal Corporations Act, 1955 and the Andhra Pradesh Municipalities Act, 1965 suitably.

This Bill seeks to give effect to the above decisions.

**BOTCHA SATYANARAYANA**

**MINISTER FOR MUNICIPAL ADMINISTRATION &**

**URBAN DEVELOPMENT**

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**BOTCHA SATYANARAYANA**

**MINISTER FOR MUNICIPAL ADMINISTRATION &**

**URBAN DEVELOPMENT**

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill 2019, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**BOTCHA SATYANARAYANA**
**MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT**

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/c.)

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, డిసెంబర్ 16వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 61వ శాసనసభ బిల్లు

**పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1955 మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2. పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1955లోని,- 1956లో IIవ చట్టమునకు సవరణ.

(1) 197వ పరిచ్ఛేదపు, ఉపపరిచ్ఛేదము (1)లోని ఖండము (i)లోని ఉప-ఖండము (ఎఫ్)ను వదలివేయవలెను.

(2) పరిచ్ఛేదములు 420 మరియు 421లలో "ఒక ప్రకటన లేదా ప్రకటన లేదా ఒక ప్రకటన చేయు" అను పదములు ఎక్కడ వచ్చిననూ, వాటికి బదులుగా "ప్రదర్శన సాధనము" అను పదములను ఉంచవలెను.

3. ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లో,- 1965లో 6వ చట్టమునకు సవరణ.

(1) 81వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (బి)ను వదలి వేయవలెను.

(2) 115వ పరిచ్ఛేదములో,-

(i) మార్జినల్ శీర్షికలో "ప్రకటనలు" అను పదమునకు బదులుగా "ప్రదర్శన సాధనములు" అను పదములను ఉంచవలెను;

(ii) "ప్రకటన" అను పదము ఎక్కడ వచ్చిననూ, దానికి బదులుగా "ప్రదర్శన సాధనము" అను పదములను ఉంచవలెను.

(iii) ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (ii)లో "పన్ను" అను పదమునకు బదులుగా "ఫీజు" అను పదమును ఉంచవలెను;

(iv) ఉప-పరిచ్ఛేదము (3)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను అదేదనగా,-

"(3) ఉప-పరిచ్ఛేదము (2) యొక్క నిబంధనలకు లోబడి, రిజిస్ట్రేషను మరియు అనుమతి ఫీజు విధించదగు ఏదేని ప్రదర్శన సాధనము విషయములో కమీషనరు, ఫీజు చెల్లింపుకు సంబంధించిన కాలావధికి అనుమతిని మంజూరు చేయవలెను.".

(3) 116వమరియు117వపరిచ్ఛేదములలో "ప్రకటన" అను పదముఎక్కడ వచ్చిననూ, దానికి బదులుగా "ప్రదర్శన సాధనము" అను పదములను ఉంచవలెను.

(4) 118వ పరిచ్ఛేదములో,-

(i) మార్జినల్ శీర్షికలో "ప్రకటనలు" అను పదమునకు బదులుగా "ప్రదర్శన సాధనములు" అను పదములను ఉంచవలెను;

(ii) "ప్రకటన" అను పదము ఎక్కడ వచ్చిననూ, దానికి బదులుగా "ప్రదర్శన సాధనము" అను పదములను ఉంచవలెను.

(5) 119వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"119. ప్రదర్శన సాధనములపై ఫీజును వసూలుచేయుట:- కమీషనరు, కౌన్సిలుచే నిర్ధారించబడునట్టి షరతులు మరియు నిబంధనలపై ఒకేసారి ఒక సంవత్సరమునకు మించని ఏదేని కాలావధికి ప్రదర్శన సాధనములపై రిజిస్ట్రేషను ఫీజులు మరియు అనుమతి ఫీజుల వసూలును రూపొందించవచ్చును.".

## ఉద్దేశాలు-కారణాలు

సంవిధానపు (నూట ఒకటవ సవరణ) చట్టము, 2016 ద్వారా, భారత సంవిధానపు VIIవ అనుసూచి యొక్క కేంద్ర జాబితాలోని నెం.92వ నమోదును మరియు రాష్ట్ర జాబితాలోని నెం.55వ నమోదును వదిలివేయడం జరిగింది. దీనికి అదనముగా, కేంద్ర ప్రభుత్వము వస్తువులు మరియు సేవల పన్ను (రాష్ట్రములకు పరిహార) చట్టము, 2017 (2017లోని 15వ కేంద్ర చట్టము) యొక్క పరిచ్ఛేదములు 5(1)(ఇ) మరియు 5(1)(జి)ల క్రింద నిబంధనలను ప్రవేశపెట్టింది. తద్వారా 55వ నమోదుతో కలిపి చదువబడిన 66వ నమోదు క్రింద విధించబడిన పన్నులు, ఏదేని సెస్సు లేదా సర్చార్జి లేదా ఫీజు, వస్తువులు మరియు సేవల పన్నులో విలీనం చేయడం జరిగింది.

ఈ క్రింది నిబంధనలను వదిలివేస్తూ లేదా తొలగిస్తూ ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017 (2017లోని 16వ చట్టము)యొక్క 173వ పరిచ్ఛేదములో రాష్ట్ర శాసనమండలి సదరు నిబంధనలను ఈ క్రింది విధముగా సవరించింది:

(ఎ) ఆంధ్రప్రదేశ్ పురపాలక కార్పొరేషనుల చట్టము, 1994 (1994లోని 25వ చట్టము) యొక్క 14వ పరిచ్ఛేదము అది పురపాలక కార్పొరేషనుల చట్టము, 1955 యొక్క 197వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లోని ఖండము (ఎఫ్)ను నిర్దేశిస్తున్నందున;

(బి) ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965 (1965లోని 6వ చట్టము) యొక్క 114వ పరిచ్ఛేదము;

పై ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను చట్టము, 2017ను పురస్కరించుకొని పురపాలక కార్పొరేషనుల చట్టము, 1955 మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లను సవరించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. పట్టణ స్థానిక సంస్థల రాబడి స్థోమతను పూర్తిగా సాధించేందుకు మరియు ప్రదర్శన సాధనముల వలన చిందరవందరగా కనిపించే ప్రకృతి సౌందర్య మైదాన ప్రాంతములను తగ్గించి ప్రజా భద్రతకు మరియు పట్టణ స్థానిక ప్రాంతములు ఆర్థికంగా పరిపుష్టి చెందేందుకు దోహదంగావించే విధంగాను ప్రచార ప్రదర్శన సాధనములు మరియు ప్రజా భద్రతను మెరుగుపరచడానికి ఏర్పాటును క్రమబద్ధంచేసి నిర్వహించుటకు ఉద్దేశించబడింది.

తదనుసారంగా, ప్రభుత్వము పురపాలక కార్పొరేషనుల చట్టము, 1955 మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లను తగురీతిగా సవరించడానికి నిర్ణయించింది.

ఈ బిల్లు, పై నిర్ణయములను అమలుపరచుటకు ఉద్దేశించబడినది.

బొత్స సత్యనారాయణ
పురపాలక పరిపాలన మరియు
పట్టణాభివృద్ధి శాఖమంత్రి

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2), అందులో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావముగల విషయముల కొరకుఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

బొత్స సత్యనారాయణ
పురపాలక పరిపాలన మరియు
పట్టణాభివృద్ధి శాఖమంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన మీదట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

బొత్స సత్యనారాయణ
పురపాలక పరిపాలన మరియు
పట్టణాభివృద్ధి శాఖమంత్రి

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్-ఛార్జి).

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.